క్లుప్తంగా

విద్యార్థి బలవన్మరణానికి బాధ్యులెవరు..?

సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్



వీఎం హోం గేటు ఎదుట బైఠాయించిన కార్పొరేటర్ శ్రీవాణి

హుడాకాంప్లెక్స్: వీఎం హోం విద్యార్థి హరినాయక్ ఆత్మహత్యకు బాధ్యులు ఎవరని సరూర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి ప్రశ్నించారు. సోమవారం హోం విద్యార్థుల ఆందోళనకు ఆమె మద్దతునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం గిరిజన విద్యార్థి కుటుంబానికి కేవలం రూ.5లక్షలు పరిహారం ఇవ్వడం సరికాదన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

మహాత్ముడికి నివాళి



మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న డాక్టర్స్ కాలనీవాసులు

హుడాకాంప్లెక్స్: మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం సరూర్‌నగర్ డివిజన్ డాక్టర్స్ కాలనీలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం పేదలకు, బాటసారులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాసరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ రామమూర్తి, కోశాధికారి ఉమామహేశ్వర్‌రావు, కార్యనిర్వాహక కార్యదర్శి టి.శ్రీనివాస్, సహాయ కార్యదర్శి కృష్ణ, చంద్రయ్య, నరేశ్, ఆంజనేయులు, భగవంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రియల్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పవన్‌కుమార్



మీర్‌పేట: తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ నియోజకవర్గం అధ్యక్షుడిగా ఆర్‌ఎన్‌రెడ్డినగర్‌కు చెందిన కుతాడి పవన్‌కుమార్‌ను ఎంపికయ్యారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర అధ్యక్షుడు బొంగు వెంకటేశ్‌గౌడ్ ఆయనకు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పవన్‌కుమార్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో అసోసియేషన్ బలోపేతానికి కృషి చేస్తానని, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన అసోసియేషన్ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

దళితుల భూమిని కాపాడాలని వినతి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

హుడాకాంప్లెక్స్: దళితుల భూమిని కాపాడాలంటూ సోమవారం సరూర్‌నగర్ మండల తహసీల్దార్ జయశ్రీకి దళిత నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సరూర్‌నగర్ నుంచి కొత్తపేట వెళ్లే దారిలోని పోచమ్మబస్తీలో సర్వే నెంబర్ 24లో ఖాళీ స్థలంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు గుడిసెలు వేశారని ఆందోళన వ్యక్తం చేశారు. తమ భూమిలో వేసిన గుడిసెలు తొలగించి చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో నాయకులు రాజు, సురేశ్, లక్ష్మయ్య, ప్రసాద్, రాము, ఎర్రన్న తదితరులున్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న ఎక్బాల్ బిన్ ఖలీఫా

పహాడీషరీఫ్: అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఆసరగా ఉంటుందని బీఆర్‌ఎస్ జల్‌పల్లి మున్సిపాలిటీ అధ్యక్షుడు ఎక్బాల్ బిన్ ఖలీఫా అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని తూర్‌కాలనీకి చెందిన మహ్మద్ యూసుఫ్ అనారోగ్యంతో చికిత్స పొంది సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్నాడు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి సిఫారసు మేరకు అతనికి రూ.60వేల చెక్కు మంజూరైంది. ఈ చెక్కును సోమవారం ఎక్బాల్ బిన్ ఖలీఫా బాధితుడికి అందజేశారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

- ప్రజలు ప్రభుత్వ సేవలను వినియోగించుకోవాలి
- సర్వసభ్య సమావేశంలో జెడ్పీ చైర్‌పర్సన్ అనితారెడ్డి



మాట్లాడుతున్న జెడ్పీచైర్‌పర్సన్ అనితారెడ్డి

కందుకూరు: కలిసికట్టుగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేద్దామని జెడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయంలోని సమావేశ హాల్‌లో ఎంపీపీ మంద జ్యోతి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ హాజరై ప్రసంగించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన సదుపాయాలు కల్పించారని.. ప్రజలు వాటిని వినియోగించుకునేలా చూడాలన్నారు. వనస్థలిపురం ఏరియా ఆస్పత్రిలో 12 మంది గైనకాలజిస్టులు అందుబాటులో ఉన్నారని వారి సేవలను పొందాలన్నారు. అనంతరం అంశాల వారీగా ఆయా శాఖల అధికారులతో చర్చించారు. మహ్మద్‌నగర్‌లో అంగన్‌వాడీ కేంద్రం శిథిలావస్థకు చేరిందని సర్పంచ్ శ్రావణి, బెల్టు షాపులు తొలగించేలా చర్యలు తీసుకుకోవాలని సర్పంచ్ ప్రభాకర్, తన పొలంనే విరాసత్ చేయడంలేదంటూ ఎంపీటీసీ సభ్యురాలు రాజమ్మ, నిషేధిత భూముల విషయమై ఎంపీటీసీ సభ్యుడు ఎల్లారెడ్డి, మీర్‌ఖాన్‌పేటలో పీఏసీఎస్ స్థలాన్ని సర్వే చేయించాలని సర్పంచ్ జ్యోతి, ఎంపీటీసీ సభ్యుడు రాములు కోరారు. జైత్వారంలో రేషన్ డీలర్‌ను మార్చాలని సర్పంచ్ సదాలక్ష్మి డిమాండ్ చేశారు. ఆర్టీసీ బస్సులు ఊట్లపల్లి, సార్లరావులపల్లికి రావడంలేదని ఎంపీటీసీ సభ్యుడు బొక్క మల్లేశ్, అన్నోజిగూడకు ఉదయం 8.30కు బస్సు సౌకర్యం కల్పించాలని సర్పంచ్ కాకి ఇందిర, అగర్‌మియాగూడకు నాలుగేళ్లుగా బస్సు సర్వీసులు లేవని సర్పంచ్ భూపాల్‌రెడ్డి, లాభాలు వస్తేనే నడుపుతారాని ఎంపీటీసీ బాల్‌రాజ్ ప్రశ్నించారు. క్రషర్ల కారణంగా ఇళ్లతో పాటు సంధ్యమ్మ చెరువు సైతం దెబ్బతింటోందని ఎంపీటీసీ సభ్యుడు ఎల్లారెడ్డి వాపోయారు. విద్యుత్ స్తంభాలు, కరెంటు సమస్యలపై సర్పంచ్‌లు రాము, శ్రావణి, భూపాల్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్.సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ డి.చంద్రశేఖర్, ఎంపీడీఓ వెంకట్రాములు, తహసీల్దార్ మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు పద్మ, రేఖ, రాజమ్మ, సులేమాన్, ఎల్లారెడ్డి, మల్లేష్, బాల్‌రాజు, రాములు, సర్పంచులు ఇందిర, కలమ్మ, శమంతకమణి, బాలమణి, జ్యోతి, సదాలక్ష్మీ, శ్రావణి, శ్రీనివాస్, రాము, ప్రభాకర్, భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

అ‘పూర్వ’ సమ్మేళనం

కందుకూరు: మండల పరిధిలోని నేదునూరు జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన 1990–91 బ్యాచ్ పదోవ తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఆదివారం సాయంత్రం మామిడిపల్లి పరిధిలోని వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ఈ సమ్మేళనంలో వారి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. వా రితో చదువుకుని మరణించిన ముగ్గురు మిత్రులకు నివాళి అర్పించారు. తమతో చదువుకున్న వారిలో ఎవరు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా సహకరించుకుందామని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



నేదునూరు జెడ్పీహెచ్‌ఎస్ 1990-91 బ్యాచ్ పదోతరగతి విద్యార్థులు

అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రాసన

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని 3వ డివిజన్ అల్మాస్‌గూడలోని అంగన్‌వాడీ సెంటర్‌లో సోమవారం బేటీ బచావో–బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకకు స్థానిక కార్పొరేటర్ జెనిగె పద్మ ఐలయ్య యాదవ్ విచ్చేశారు. 6నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన, సంవత్సరం నిండిన పిల్లలకు పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పద్మ మాట్లాడుతూ.. ఆడపిల్లపై సంరక్షణతో పాటు ఆడపిల్లలను చదివించాలని అన్నారు. బాల్య వివాహాలు చేయడం నేరమని గుర్తు చేశారు. వారికి తల్లితండ్రులు అండగా ఉండాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆడపిల్లల సంరక్షణకు ఎన్నో సంక్షేమ పథకాలు, రక్షణ చట్టాలను తీసుకువచ్చాయని గు ర్తు చేశారు.



చిన్నారులకు అన్నప్రాసన చేస్తున్న కార్పొరేటర్

ఈ కార్యక్రమంలో సీడీపీఓ వనితాదేవి, సూపర్‌వైజర్ జ్ఞానమూర్తి, అంగన్‌వాడీ టీచర్లు ఎం.నిర్మల, బి.సత్యవతి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, గర్భిణులు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

‘పన్నులను ఉపసంహరించుకోవాలి’



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న కాలనీల ప్రతినిధులు

మీర్‌పేట: కార్పొరేషన్ పరిధిలో పెంచిన ఇంటి పన్నులను వెంటనే ఉపసంహరించుకునేలా చర్యలు తీసుకోవాలని 20 కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు విద్యాశాఖ మంత్రి సబితారెడ్డిని కోరారు. ఆదివారం రాత్రి మీర్‌పేటలోని క్యాంపు కార్యాలయంలో ఈ మేరకు ఆమెకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. 2022–23 వార్షిక సంవత్సరంలో పన్నులను పెంచగా, 2022 ఏప్రిల్ నుంచే ఇంటి పన్నులను చెల్లించామని అన్నారు. సవరించిన ఇంటి పన్నులతో పాటు మిగతా బకాయిలను మున్సిపల్ సిబ్బంది ఇంటింటికి తిరిగి వసూలు చేస్తున్నారని, వెంటనే వీటన్నింటిని ఉప సంహరించుకోవాలని మంత్రి దృష్టికి తెచ్చారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించి ఇంటి పన్నులపై సమీక్ష నిర్వహించి చర్యలు తీసుకోవాలని కమిషనర్ నాగేశ్వర్‌ను ఆదేశించారు. సమీక్షలో నిర్ణయించిన ప్రకారం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు వంటేరు నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి పూర్తి సహకారం

మాజీ వైస్ చైర్మన్ నర్సింహారెడ్డి



నర్సింహారెడ్డిని సన్మానిస్తున్న 5, 26 డివిజన్ల కాలనీవాసులు

బడంగ్‌పేట్: డివిజన్ పరిధిలోని సమస్యలను పరిష్కరించేందుకు మేయర్ చిగురింత పారిజాతతో నిధులు మంజూరు చేయించి అభివృద్ధికి సహకరిస్తానని బడంగ్‌పేట కార్పొరేషన్ మాజీ వైస్ చైర్మన్, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిగురింత నర్సింహారెడ్డి కాలనీవాసులకు హామీ ఇచ్చారు. సోమవారం అల్మాస్‌గూడలోని 5వ, 26వ డివిజన్లలో నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్‌రెడ్డితో కలిసి ఆయన పర్యటించారు. కాలనీలల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ స్తంభాలు లేవని త్వరగా మంజూరు చేయించాలని కాలనీవాసులు కోరారు. మేయర్ చిగురింత పారిజాత, అధికారులతో కలిసి చర్చించి కాలనీల అభివృద్ధికి నిధులు మంజూరు చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలు కాలనీలకు చెందిన సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

నిరుపేద ఇంటి నిర్మాణానికి ‘వీఆర్‌వన్’ చేయూత

మంచాల: నిరుపేదలకు అండగా నిలుస్తామని వీఆర్‌వన్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.కె.భిక్షపతి అన్నారు. సోమవారం మంచాల మండల పరిధిలోని జాపాల గ్రామానికి చెందిన హైమావతికి గృహనిర్మాణ నిమిత్తం 30 బస్తాల సిమెంట్, ఒక ట్రాక్టర్ ఇసుకను ఫౌండేషన్ ద్వారా ఉచితంగా సరఫరా చేశారు.

రఘుమారెడ్డికి నేతల నివాళి



రఘుమారెడ్డి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న బీజేపీ నాయకులు

తుక్కుగూడ: మహేశ్వరం పీఏసీఎస్ మార్కెట్ కమిటీ డైరెక్టర్, తుక్కుగూడ మున్సిపాలిటీ బీజేపీ నాయకుడు చింతల రఘుమారెడ్డి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. సోమవారం ఆయన దశ దిన కర్మను తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలోని ఆయన వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, రాష్ట్ర నాయకులు తూళ్ల వీరేందర్‌గౌడ్, నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములుయాదవ్, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

అభివృద్ధికి దూరంగా కార్పొరేషన్



సమావేశమైన బీజేపీ కార్పొరేటర్లు

- అవిశ్వాస తీర్మానానికి మేం రెడీ..
- కలిసివచ్చే కార్పొరేటర్లకు ఆహ్వానం
- బీజేపీ కార్పొరేషన్ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి

బడంగ్‌పేట్: కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు.. బీఆర్‌ఎస్‌తో లోపాయికారి ఒప్పందం చేసుకుని బడంగ్‌పేట కార్పొరేషన్ అభివృద్ధికి అడ్డుపడుతున్నారని బీజేపీ కార్పొరేటర్లు ఆరోపించారు. సోమవారం బీజేపీ కార్పొరేటర్లు నాదర్‌గుల్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ–10, కాంగ్రెస్–7, టీఆర్‌ఎస్–13, ఇద్దరు స్వతంత్రులు విజయం సాధించగా ఇండిపెండెంట్లు టీఆర్‌ఎస్‌లో చేరారు. కాంగ్రెస్ నుంచి గెలిచిన పారిజాతను టీఆర్‌ఎస్‌లో చేర్చుకుని మేయర్ పదవి కట్టబెట్టారు. ఇప్పుడు ఆమె తిరిగి సొంతగూటికి చేరింది. అయినప్పటికీ బీఆర్‌ఎస్ నాయకులు మేయర్‌పై అవిశ్వాసం ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు. మంత్రి సబితారెడ్డి, మేయర్ పారిజాత మధ్య ఆధిపత్య పోరుతో కార్పొరేషన్ అభివృద్ధికి నోచుకోక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మేయర్, డిప్యూటీ మేయర్, అధికారుల నిర్లక్ష్యం వల్ల బడంగ్‌పేట అభివృద్ధికి దూరంగా ఉందన్నారు. అవిశ్వాస తీర్మానానికి బీజేపీ కార్పొరేటర్లు కట్టుబడి ఉన్నారని అభివద్ధి కోరుకునే వివిధ పార్టీల కార్పొరేటర్లు కలిసి వస్తే స్వాగతిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్‌రెడ్డి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దడిగ శంకర్, కార్పొరేటర్లు సునీత, మాధురి, లక్ష్మారెడ్డి, అమిత, పద్మ, రమాదేవి, ఇంద్రసేన, అనిత తదితరులున్నారు.

భారత్ జోడో యాత్ర విజయవంతం



కందుకూరు: జెండా ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు



మహేశ్వరం: మన్సాన్‌పల్లి చౌరస్తాలో..



బడంగ్‌పేట చౌరస్తాలో..

సంబురాలు నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు

కందుకూరు: ఏఐసీసీ జాతీయ కార్యదర్శి రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు చేపట్టిన భారత్ జోడో యాత్ర విజయవంతంగా ముగిసిన సందర్భంగా సోమవారం యూత్ కాంగ్రెస్ మండల నాయకుడు సాడపు వెంకటేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో కందుకూరులో జెండా ఆవిష్కరించి సంబురాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ అజీజ్, ఎండీ అఫ్జల్‌బేగ్, ఖాజా మోహినుద్దీన్, సుధాకర్‌రెడ్డి, జగదీశ్‌కురుమ, ఎండీ సల్మాన్, పాండురంగారెడ్డి, మహేందర్‌రెడ్డి, బాబు, ప్రశాంత్‌కుమార్, నర్సింహ, రాజశేఖర్‌రెడ్డి, శ్రీనుగౌడ్, నవీన్, ఫయాజ్, నారాయణ, ప్రశాంత్, సంతోశ్‌కుమార్, రాజ్‌కుమార్, ఎన్‌ఎస్‌యూఐ నాయకులు ప్రభాకర్, నయీమ్ పాల్గొన్నారు.

అమ్మవార్లకు ప్రత్యేక పూజలు

రాహుల్‌గాంధీ ముగింపు యాత్రను పురస్కరించుకుని యూత్ కాంగ్రెస్ మండల నాయకుడు దంతోజు నర్సింహాచారి ఆధ్వర్యంలో జిల్లా యూత్ అధ్యక్షుడు పి.రవికాంత్‌గౌడ్‌తో కలిసి పెద్దమ్మ, మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుంటి మహేశ్‌కుమార్, చిర్ర శ్రీకాంత్, ఓంకార్, శివయాదవ్, లింగంయాదవ్, చేతన్ పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరణ

బడంగ్‌పేట్: రాహుల్ గాంధీ పాదయాత్ర ముగింపు సందర్భంగా సోమవారం బడంగ్‌పేట చౌరస్తాలో కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షుడు పెద్దబావి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో దేశ నాయకులకు పూలమాలలు వేసి జెండా ఆవిష్కరించారు. అనంతరం పాదయాత్రగా నడిచివెళ్లి ఉమామహేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాదయాత్ర విజయవంతంగా పూర్తయినందుకు 501 కొబ్బరికాయలు కొట్టి హారతులిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగురింత పారిజాతారెడ్డి, సీనియర్ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, జైహింద్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాఘవేందర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు బాబు, గోవర్ధన్‌రెడ్డి, కార్పొరేటర్లు మనోహర్, సుదర్శన్‌రెడ్డి, బాలునాయక్, శ్రీనివాస్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు అమృతనాయుడు, బాలకృష్ణ, వరుణ్‌రెడ్డి, విజయ్‌కుమార్, కుమార్, సుభాన్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

జోడోతో పార్టీకి జోష్

పహాడీషరీఫ్: రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రతో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి అన్నారు. భారత్ జోడో యాత్ర ముగింపు సందర్భంగా సోమవారం సలాలలోని ఫీలి దర్గాలో కాంగ్రెస్ నాయకులు ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ మేయర్ పారిజాతరెడ్డి, సీనియర్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి, జంగారెడ్డి, జల్‌పల్లి మున్సిపాలిటీ కార్యనిర్వాహక అధ్యక్షుడు సాధిక్ మహ్మద్, ఉపాధ్యక్షుడు అబ్దుల్ బారీ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌దే అధికారం

మహేశ్వరం: వచ్చే ఎన్నికల్లో కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గొల్లూరు రాజు అన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో పాదయాత్ర గాంధీ వర్ధంతి రోజు విజయవంతం కావడంతో సోమవారం మండల పరిధిలోని మన్సాన్‌పల్లి చౌరస్తాలో జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాల్‌రాజ్, అంజయ్య, ప్రవీణ్, శ్రీనివాస్, సుధాకర్, బాలు, శివ, రాఘవేందర్ పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయంలో..

తుక్కుగూడ: రాహుల్‌గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి అన్నారు. సోమవారం రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర ముగింపు సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు జంపన్న యాదవ్, నాయకులు జానకీరామ్, శివగళ్ల యాదయ్య, వెంకటేశ్ యాదవ్, పాండురంగారెడ్డి, రాజేందర్, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



పహాడీషరీఫ్: ఫీలి దర్గాలో ప్రార్థనలు



తుక్కుగూడ: సాయిబాబా ఆలయంలో..



కందుకూరు: రాచులూరు గేట్ వద్ద పూజలు

పహిల్వాన్లకు నగదు పురస్కారం



నగదు పురస్కారాన్ని అందుకుంటున్న పహిల్వాన్లు

పహాడీషరీఫ్: పాతబస్తీలో నిర్వహించిన కుస్తీ పోటీల్లో విజేతలుగా నిలిచిన పహిల్వాన్లకు చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి నగదు పురస్కారాన్ని అందజేశారు. ఇటీవల మణికొండలో నిర్వహించిన తెలంగాణ కేసరీ పోటీల్లో విజేతలను ప్రోత్సహించిన మాదిరిగానే.. తాజాగా బాల్‌కేసరీ విజేత అబ్దుల్లాకు రూ.10 వేలు, కుమార కేసరీ సవూద్ మహరూస్‌లకు రూ.15 వేల ఆర్థికసాయం అందించారు. ఆయన ఢిల్లీలో ఉన్న నేపథ్యంలో నగదు పురస్కారాన్ని పార్టీ నాయకులు చలువాది రాజేశ్, పండెం కొండల్ యాదవ్‌లు ఎంపీ తరఫున పహిల్వాన్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో 2004 ఆంధ్రకేసరీ టైటిల్ విజేత అబ్దుల్లా బామాస్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రయ్య మృతి పార్టీకి తీరని లోటు

కాంగ్రెస్ సీనియర్ నేత నర్సింహారెడ్డి

మహేశ్వరం: ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిగురింత నర్సింహారెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని తుమ్మలూరు గ్రామానికి చెందిన రాజమోని చంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న నర్సింహారెడ్డి చంద్రయ్య భౌతికకాయానికి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చంద్రయ్య మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. నివాళి అర్పించిన వారిలో నాయకులు సంగారెడ్డి, సాయి,నరేశ్, శివ, రాజు, మహేశ్, శ్రీధర్ పాల్గొన్నారు.